క్లుప్తంగా

భూమిపూజ

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎదుట రోడ్డుపై శివాజీ విగ్రహం ఏర్పాటుకు గురువారం గ్రామస్తులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు సంటెన్న, మెండె వెంకటరమణ, లోకేశ్వరం వీడీసీ సభ్యులు ఉన్నారు.

కండువాల వేడుక



కండువాలతో నాయీ బ్రాహ్మణులు

సోన్: మండలంలోని న్యూబొప్పారం గ్రామ సమీపంలో శుక్రవారం నాయీ బ్రాహ్మణులు కండువాల వేడుక నిర్వహించారు. ఈసందర్భంగా యువకులు, దోస్తులు ఒకరికొకరు కండువాలు వేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి ఆటపాటలతో సంతోషంగా గడిపారు.

జల దేవతలకు పూజలు

కుంటాల: దసరా పండుగ పురస్కరించుకొని కుంటాలకు చెందిన జక్కుల పరివార్ కుటుంబ రైతులు శుక్రవారం అటవీ ప్రాంతంలో జలదేవతలకు పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగుండాలని కోరుతూ దేవతలను మొక్కుకున్నారు. రోజంతా కుటుంబసభ్యులతో సందడిగా గడిపి సహపంక్తి భోజనాలు చేశారు.

ముగిసిన రథోత్సవం



వేడుకలో పాల్గొన్న ప్రజలు

లక్ష్మణచాంద: దసరా సందర్భంగా మండల కేంద్రంలో 11 రోజులుగా నిర్వహిస్తున్న అష్ట భుజ వేణుగోపాల స్వామి రథోత్సవం గురువారం ముగిసింది. ఒక్కో రోజు ఒక్కో వాహనంపై స్వామివారిని ఊరేగించినట్లు అర్చకులు మాధవ్ తెలిపారు.

ఘనంగా తిరునక్షత్ర పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్‌లో శ్రీ గోదాశ్రీకృష్ణ మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంకటేశ్వర స్వామి అవతరించిన శ్రావణ నక్షత్రం నేపథ్యంలో అభిషేకాలు, అర్చనలు చేసినట్లు వెంకటరమణచార్యులు తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించొద్దు



జౌలా(కే)లో మాట్లాడుతున్న ఎస్సై జుబేర్

తానూరు: స్థానికసంస్థల ఎన్నికల నేపథ్యంలో అమలులో ఉన్న ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తపవ్పని ఎస్సై షేక్ జుబేర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హిప్నెల్లి, జౌలా, జౌలా(కే) గ్రామాల్లో ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ పార్టీల అభ్యర్థుల కోసం గొడవలకు దిగవద్దని సూచించారు. నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు అతీక్, తరి రమేశ్ తదితరులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో కాంగ్రెస్ నాయకుడు ఆకుల లచ్చన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తరి శంకర్ తదితరులున్నారు.
కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఉట్నూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్, సతీశ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముడికె మల్లేశ్‌యాదవ్, నాయకులు తక్కల్ల సత్తెన్న, బొడ్డు గంగన్న, చెన్ను మల్లేశ్, రవిగౌడ్ తదితరులున్నారు.

గాంధీజీకి నివాళి

నిర్మల్‌ఖిల్లా: అహింసను ఆచరించడమే మహాత్మా గాంధీకి సరైన నివాళి అని వక్తలు అన్నారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ సబ్ జైలులో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. జైలు జిల్లా పర్యవేక్షణ అధికారి చిరంజీవి, కె.రాజలింగం, కృష్ణంరాజు, రమేశ్, నారాయణ పాల్గొన్నారు.



ముధోల్: చించాలలో అమ్మవారి శోభాయాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్‌లోని శాంతినగర్ కాలనీలో కోలాటం ఆడుతున్న భక్తులు



దిలావపూర్‌లో అమ్మవారి శోభాయాత్రలో సందడి చేస్తున్న భక్తులు

దుర్గామాత శోభాయాత్ర



తానూరు మండలం బెల్‌తరోడాలో..



లక్ష్మణచాంద : అమ్మవారి శోభాయాత్రలో సందడిగా గడుపుతున్న పొట్టపెల్లి గ్రామస్తులు



కుంటాలలో..



భైంసారూరల్: మహాగాంలో..

జిల్లాలో దుర్గామాతకు వీడ్కోలు పలికారు. కొన్నిచోట్ల గురువారం, మరికొన్ని చోట్ల శుక్రవారం నిమజ్జనం నిర్వహించారు. మండపాల వద్ద పూజలు, అభిషేకాల అనంతరం దుర్గాదేవి ప్రతిమలను ప్రత్యేక వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. ఈసందర్భంగా అమ్మవారి శోభాయాత్రలో భక్తులు నృత్యాలు చేస్తూ కోలాటం వేస్తూ సందడిగా గడిపారు. ముధోల్ మండలంలోని చించాలలో దుర్గాదేవి శోభాయాత్రను ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.
– సాక్షి నెట్‌వర్క్

చైతన్యపరచడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం



కల్లూరులో ప్రణామం చేస్తున్న స్వయంసేవకులు



పెంబి: మందపల్లిలో..

కుంటాల: సమాజాన్ని చైతన్య పరచడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని ఇందూర్ విభాగ్ సహ కార్యవహ వరగంటి శ్రీనివాస్, నగర విద్యార్థి ప్రముఖ్ ఉప్పు రాజు పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని కల్లూరు, లింబా(బి) గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. జిల్లా గ్రామ వికాస ప్రముఖ్ నాగమణి లింగన్న, మంగల సుధాకర్, నారాయణ, సేవకులు పాల్గొన్నారు
పెంబి: మండలంలోని మందపల్లిలో నిర్వహించిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో విశ్రాంత ఉపాధ్యాయుడు మట్ట వెంకన్న, ఇందూర్ విభాగ్ ప్రచారక్ వెంకట శివకుమార్, స్వయంసేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.
నర్సాపూర్(జి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నర్సాపూర్(జి) మండలకేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విభాగ్ సామాజిక సామరస్యత సంయోజక్ అల్లాడి సూర్యనారాయణ, ఖండ కార్యావాహ ప్రమోద్, గోపిడి గంగారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుతో అవస్థలు



మూటాపూర్ సమీపంలో రోడ్డు దుస్థితి



గుంతల్లో నిలిచిన వర్షపునీరు

లక్ష్మణచాంద: మండలకేంద్రం నుంచి రాచాపూర్ మీదుగా నిర్మల్‌కు నిత్యం వందలాది మంది వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. రాచాపూర్ నుంచి మూటాపూర్ మీదుగా నిర్మల్ వెళ్లే ప్రధాన రోడ్డు కిలోమీటర్ మేర గుంతలమయంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా సాయిబాబా పుణ్యతిథి



కుంటాలలో భజన చేస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం సాయిబాబా పుణ్య తిథి ఘనంగా నిర్వహించారు. సాయిబాబా సమాధి అయి 105 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రతి ఏటా విజయదశమి రోజు ఈ వేడుక జరుపుకొంటారు. బాబాకు మంగళస్నానం, అభిషేకం, అలంకరణ, అర్చన, హారతి, తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.
నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గండిరామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో గురువారం దసరా వేడుకలు నిర్వహించారు. సాయి పుణ్య తిథిని పురస్కరించుకొని ఆలయ పూజారులు పూజాది కార్యక్రమాలు, మధ్యాహ్న హారతి, అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం శమీ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్ రెడ్డి, సభ్యులు పూదరి నరహరి, నారాయణరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉప్పుల నందు, చౌదరి, శంకర్, దశగౌడ్, బాబన్న పాల్గొన్నారు.

ఈరోజు

మున్నూరుకాపు సంఘం తాలుకా సమావేశం
లోకేశ్వరం: బాసరలోని సరస్వతీ అఖిలభారత మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం చారిటబుల్ ట్రస్ట్ స్థలంలో శనివారం ఉదయం 10 గంటలకు మున్నూరుకాపు సంఘం తాలుకా సభ్యుల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం తాలుకా అధ్యక్షుడు రోల్ల రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్నూరుకాపు సంఘం సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యుత్ బంద్
లక్ష్మణచాంద: మండలంలోని పీచర సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ మహేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వైభవంగా దసరా పండుగ



కుంటాల పోలీస్‌స్టేషన్‌లో పూజ చేస్తున్న సిబ్బంది



నర్సాపూర్(జి) పోలీస్‌స్టేషన్‌లో..



జమ్మితో కుభీర్ గ్రామస్తులు



తానూరు: భోసిలో జమ్మికి వెళ్తున్న గ్రామస్తులు



ఖానాపూర్ : గోసంపల్లెలో దసరా వేడుకలో..



భైంసారూరల్: వాలేగాంలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



దస్తురాబాద్‌లో..

జిల్లావ్యాప్తంగా గురువారం దసరా పండుగ ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద శమీ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరికొకరు జమ్మిఆకు(బంగారం) ఇచ్చి పుచ్చుకుని అలయ్‌బలయ్ చెప్పుకున్నారు. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లినవారు స్వగ్రామాలకు రావడంతో సందడి నెలకొంది. పలు ఆలయాల వద్ద వాహన పూజ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్లు, ఇతర కార్యాలయాల్లో ఆయుధపూజ నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్

మహాత్ముడికి ఘన నివాళి



ముధోల్‌లో..



నిర్మల్‌లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



సోన్: న్యూవెల్మల్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



లక్ష్మణచాంద పోలీస్‌స్టేషన్‌లో..



లోకేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది

జిల్లాలో గురువారం మహాత్మాగాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్ముడు జాతికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నేతలు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్

అంబేడ్కర్ స్ఫూర్తితో చదువుకోవాలి



నిర్మల్‌లోని బుద్ధవిహార్‌లో సభ్యులు



భైంసారూరల్: తిమ్మాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

తానూరు: మండలకేంద్రంతోపాటు ఉమ్రి(కె), దౌలతాబాద్, తానూరు, బెంబర, ఎల్వి గ్రామాల్లో దమ్మచక్ర పరివర్తన దివస్ నిర్వహించారు. భారతీయ బౌద్ధమహాసభ సభ నాయకులు మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని 1956 అక్టోబర్ 14న అంబేడ్కర్ మహారాష్ట్రలోని నాగపూర్‌లో 50 వేల మందితో దమ్మదీక్ష స్వీకరించారని.. అప్పటినుంచి ఈ ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ఉన్నత చదువులు చదవాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు వాగ్మారే గంగాధర్, ఆనంద్‌రావ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.
భైంసాటౌన్: పట్టణంలో గురువారం దమ్మచక్ర పరివర్తన దివస్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా కాలనీల యువకులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంచశీల్ జెండాలు ఆవిష్కరించారు. అంబేద్కర్, బుద్ధుడి చిత్రపటాలతో వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎమ్మెల్యే రామారావు పటేల్, ఏఎస్పీ అవినాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
ముధోల్: మండలకేంద్రంలో దమ్మచక్ర పరివర్తన్ దివస్ సందర్భంగా బౌద్ధ విహారాలు కమ్యూనిటీ హాళ్ల ముందు పంచశీల్ జెండా ఆవిష్కరించారు. బుద్ధుడు, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. బుద్ధుడు, అంబేడ్కర్ చిత్రపటాలతో ర్యాలీ తీశారు. సీఐ మల్లేష్, ఎస్సై బిట్లా పెర్సిస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.
భైంసారూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో తిమ్మాపూర్, చుచుంద్, వానల్‌పాడ్, కుంబి, మిర్జాపూర్, టాక్లి, లింగా, కోతల్‌గాంతోపాటు తదితర గ్రామాల్లో దమ్మచక్ర పరివర్తన్ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.
నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని సోఫీనగర్ బుద్ధ విహార్‌లో దమ్మ చక్ర పరివర్తన్ దివస్ నిర్వహించారు. నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శాంతిమార్గంలో నడవాలని సూచించారు. అంబేడ్కర్ బౌద్ధ మతం స్వీకరించిన రోజును దమ్మ చక్ర పరివర్తన్ దివస్‌గా జరుపుకొంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి, గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు రావుల గంగన్న, సభ్యులు సంజీవ్, లక్ష్మణ్, శాంతారాం, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సన్మానం



నిర్మల్‌రూరల్: జోయల్‌ను సన్మానిస్తున్న టీచర్లు



కుంటాల : సన్మానగ్రహీతలతో నాయకులు

నిర్మల్‌రూరల్: గ్రూప్–1 ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన జోయల్‌ను శుక్రవారం ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్‌లో జోయల్ ఇంట్లో ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్, జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
కడెం: మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దుర్గంరాజేందర్ ఇటీవల గ్రూప్–2 ఫలితాల్లో ప్రతిభ కనబర్చి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యాడు. శుక్రవారం గ్రామస్తులు అతడిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇందులో హైమద్, ప్రసాద్, రాజేశ్, పోషగౌడ్, శ్రీనివాస్, మధుకర్, సురేశ్‌గౌడ్ తదితరులున్నారు.
లక్ష్మణచాంద: ఇటీవల ఫిజియోథెరపీ పూర్తి చసిన మండలంలోని చామన్‌పెల్లి గ్రామానికి చెందిన ఎల్కి రమ్యను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు అయిట్ల సుదర్శన్, రమణ, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు..
భైంసారూరల్: మండలంలోని వానల్‌పహాడ్ గ్రామానికి వన్నెతెద్దామని ఉపాధ్యాయులు కదారి దశరథ్ అన్నారు. ఇటీవల గ్రూప్–1 ఫలితాల్లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన కర్రెం సంపత్‌రెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మైస అరవింద్, ఏసీఎఫ్ అవార్డు గ్రహిత ఆమడే జనార్దన్, ఎంబీబీఎస్‌లో సీటు పొందిన చందనే స్నేహిత్‌ను గ్రామ ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు, గ్రామస్తులు సన్మానించారు. పలువురు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యోగులు కదారి దశరథ్, ధర్మాజీ చందనే, గణపతి, నాయకులు ముత్యం రెడ్డి, రాంకుమార్, గౌర శ్రీనివాస్, రాహుల్, సాయారెడ్డి పాల్గొన్నారు.
కుంటాల: ఇటీవల వెలువడిన గ్రూప్–2 ఫలితాల్లో కుంటాలకు చెందిన గోవర్ధన్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం పొందాడు. కొత్త కాపు నారాయణ, దాసరి రమేష్, తాటి గంగాదాస్, సీపతి వివేకానంద్ ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందారు. శుక్రవారం వీరిని కుంటాలలోని మున్నూరు కాపు సంఘ భవనంలో సంఘ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట రాఘవేందర్, జక్కుల గజేందర్, జుట్టు మహేందర్, పోశెట్టి, కొత్తకాపు గంగన్న, గజ్జారాం, సోమశంకర్, నరేందర్, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలు కాపాడుకోవాలి

నిర్మల్‌టౌన్: ఆధ్యాత్మికత, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి దసరా వేడుకలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ శుభపరిణామాలకు సంకేతమన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో 600 ఆలయాలను నిర్మించామన్నారు. ఆలయాల సందర్శనతో ఆధ్యాత్మిక చింతన, సానుకూల దృక్పథం పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలుక రమణ, నాయకులు రాజేందర్, ప్రదీప్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. అనంతరం కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఆడిపాడారు. అనంతరం నిమజ్జనం చేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముథోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899